RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి170 పేజీలు 04 శనివారం06 డిసెంబర్ 2025

# సీఎం రేవంత్ వరాల జల్లు

మన సాక్షి గొంతుక డెస్క్ వరంగల్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగానే వరంగల్ ఎయిర్పోర్ట్ కు డిసెంబర్ నెలాఖరులోగా భూసేకరణ పనులు పూర్తిచేసి వచ్చే మార్చి 31లోగా ఎయిర్ పోర్టు పనులను, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను, ఔటర్ రింగ్ రోడ్డు పనులను ప్రారంభిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలు అందిస్తున్నామని, మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నర్సంపేట నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందలేదని, ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి బాధ్యత అన్నారు



## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

వరంగల్ జిల్లా నర్సంపేటలో 508 కోట్ల 84 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు, రూ.130కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల, రూ. 56.40 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి నెక్కొండ రహదారి, రూ. 82.56 కోట్లతో హనుమకొండ -నర్సంపేట-మహబూబాబాద్ నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశారు.




# ఈఎంఐలు కట్టేవారికి శుభవార్త

మన సాక్షి గొంతుక డెస్క్ రెపో రేటు ప్రభావం బ్యాంకుల నుంచి తీసుకునే లోన్లపై ప్రభావితం చూపుతుంది. రెపో రేటు తగ్గింపు వల్ల ఈఎంఐలపై చెల్లించే వడ్డీ అనేది తగ్గుతుంది. దీని వల్ల మీరు చెల్లించాల్సిన ఈఎంఐ తగ్గుతుంది. ఇక రెపో రేటును తగ్గించినప్పుడు బ్యాంకులు కూడా వివిధ రుణాలపై వడ్డీ రేటును తగ్గించాల్సి ఉంటుది. దీని వల్ల కొత్తగా లోన్ తీసుకునేవారికి కూడా వడ్డీ రేట్లు తగ్గుతాయి. ఏ విధంగా చూసుకున్న ఇది ప్రజలకు శుభవార్తగా చెప్పవచ్చు.




# పావలా వడ్డీకే రుణాలు

మన సాక్షి గొంతుక డెస్క్ మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉన్నతవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు శుభవార్త చెప్పారు. విదేశీ విద్య కోసం 'కలలకు రెక్కలు' అనే పథకం రూపొందించినట్లు తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా పావలా (25 పైసల) వడ్డీతో రుణాలు అందిస్తామని చెప్పారు. సీఎం ప్రకటనపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# మోసానికి నిండు ప్రాణం బలి

**మన సాక్షి గొంతుక డెస్క్** బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ చేసిన దారుణమైన మోసానికి శ్రీ సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీమంత్రి హరీష్ రావు లు ఆరోపించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపణలు చేశారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని తీవ్ర ఆరోపణలు గుప్పించారు.సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు

# సీఎం ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధం.!

మన సాక్షి గొంతుక డెస్క్ దానం నాగేందర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే తాను ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా.. ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్తేమీ కాదని అన్నారు. ఇప్పటివరకు 11 సార్లు ఎన్నికల బరిలో నిలిచినట్లు చెప్పుకొచ్చారు.ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్ దగ్గర రాజీనామాకు సమయం కోరిన నేపథ్యంలో... స్పీకర్ గడ్డం ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.




# పార్టీ బలోపేతం కార్యకర్త బాధ్యత...



మన సాక్షి గొంతుక డెస్క్ తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని మంత్రి లోకేష్ తెలిపారు. పార్టీ బలోపేతంపై కలసికట్టుగా అందరం ముందుకెళ్లాలన్నారు.



# గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి.

## ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం గ్రామాలలో మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి జరిగినపుడే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అని గోపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే పరమావధి గా పనిచేస్తున్నది అని తెలియజేశారు. ప్రజలు ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే సర్పంచిగా గెలిచిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే పేద ప్రజలు ఆనందంగా జీవిస్తారని, ఆర్థికంగా ప్రజలు ఎదుగుతారని అన్నారు. గ్రామంలో మార్పు రావాలి అంటే అధికార పార్టీ బలపరిచిన మమ్మల్ని గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందే విధంగా బాధ్యత తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు. జనరల్ స్థానంలో వచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



# గ్రామానికి సేవ చేస్తా ఆశీర్వదించండి

## ఒక్క అవకాశం ఇవ్వండి

## అభివృద్ధిలో మార్పు తీసుకొద్దాం...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ ఎన్నికలలో బరిలో బాల్నే రాజేష్ ఉన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన బాల్నే రాజేష్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,స్థానికంగా ఉండి గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా నన్ను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందినప్పుడే జిల్లాలు ,రాష్ట్ర ,దేశం అభివృద్ధి చెందినట్టు అని గ్రామస్థాయి నుండి అభివృద్ధి నడిపించాల్సిన బాధ్యత సర్పంచ్ పై ఉంటుందని ఆ బాధ్యతను తనకు ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే తాను తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న అందరికీ తమ్ముడిగా రాజేష్ అని పిలిస్తే పలుకుతానాన్ని సమస్య ఏదైనా పరిష్కారానికి మార్గం చూపే వ్యక్తిగా నడుచుకుంటానని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. కేసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి నమ్మకంతో తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.

# మీ తమ్ముని నేను గ్రామనికి సేవ చేయడానికి వచ్చా......

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం మీ తమ్ముని నేను గ్రామానికి సేవ చేయడానికి వచ్చానని నక్క వాని గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోతుల వెంకటేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ముందు ఉంటానని, గ్రామంలో జరగవలసిన అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని అన్నారు. నమ్మకంతో ఓటు వేసి గెలిపించి గ్రామంలో అభివృద్ధికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. స్థానికంగా ఉండి ఎప్పుడు ప్రజలలో ఉండే నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ఉన్న సమస్యలను తీర్చాలని అందులోనే అసలైన సంతృప్తి ఉందని, ప్రజాసేవ చేయాలి అంటే అది సర్పంచ్ గా వచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు తనకు అందించి ప్రజలు ఓటు వేసి గెలిపించి మీ సేవకు నన్ను పాత్రుని చేయాలని కోరారు



## మాధవరం కాంతారావు నీ మర్యపూర్వకంగా

# కలిసిన మహిళా నేతలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 5 హైదరాబాద్ కూకట్ పల్లి లోని మాధవరం కాంతారావు కి నిజామాబాద్ ఇంచార్జీ గా బీజేపీ అధిష్టానం నియమించిన విషయం తెలుసుకున్న బిజెపి బాలానగర్ 120 డివిజన్ మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ కేంసారం రూప వారణాసి సునీత శివరంజని తేజస్విని కలిసి పుష్పగుచ్ఛం అందించి అనంతరం శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. కేంసారం రూప మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ నీ ఎంతో బలోపేతం చేసి ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం కల్పిస్తూ ముందుకెళ్తున్న కాంతారావు సేవలను గౌరవించిన బిజెపి అధిష్టానం ప్రత్యేకంగా నిజామాబాద్ ఇంచార్జీ గా నియమించడం చాలా సంతోషకరమని ఆమె అన్నారు. మునుముందు కాంతారావు మరెన్నో పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు రూప తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్షణ శాఖ స్థలంలో అక్రమ కట్టడాలు కూల్చివేత..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 5 హైదరాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని రక్షణ శాఖ స్థలంలో అక్రమంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలపై కంటోన్మెంట్ అధికారులు ఉక్కుపాదం మోపారు. భాటియా గార్డెన్ బంగ్లా నెంబర్ 207 లో అక్రమ వ్యాపార సముదాయాలు కొనసాగుతున్న భవనంపై కొరడా జులిపించారు.గత కొంతకాలంగా ఈ భవనంలో సెల్ ఫోన్ విడిభాగాలకు సంబంధించిన పెద్ద గోడౌన్ నిర్వహిస్తుండగా ఇప్పటికే పలుమార్లు కంటోన్మెంట్ అధికారులు నోటీసులు జారీ చేసిన కూడా వారు నిర్లక్ష్యం వహించడంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు శుక్రవారం రోజు కంటోన్మెంట్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. స్థానిక పోలీసుల సహాయంతో ఈ కూల్చివేతలు ముగించారు.

# పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక డిసెంబర్ 5 త్వరలో రానున్న ఎంపీటీసీ. జెడ్పిటిసి ఎన్నికలు మరియు పురపాలిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా షెడ్యూల్ నైన్లో బీసీ బిల్లు చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే 9 షెడ్యూల్లో చేర్చాలని బీసీలకు రాజ్యాధికార%శీ% ద్వారానే అన్ని రంగాల్లో సమస్యలు పరిష్కారం అవుతాయి అని ఆయన అభిప్రాయపడ్డారు తమిళనాడు లో బీసీలకు 69 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతున్నాయని అదే తరహాలో ఉద్యమాలు పోరాటాలు చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలని బీసీలు చేసే పోరాటానికి ఎస్సీలు ఎస్టీలు మద్దతు ఇవ్వాలని అదేవిధంగా భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీల పోరాటాలకు కూడా బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర? పద్ధతిస్తుందని ఆయన తెలిపారు.అత్యంత వెనుకబడిన బీసీ కులాలకు స్థానిక సంస్థల ఉప వర్గీకరణ చేసి రిజర్వేషన్లు కల్పించాలని బీసీలకు అన్యాయం జరుగుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలని లేని పక్షంలో అందులో బీసీ ఎస్సీ ఎస్టీల నిరుపేద వర్గాలకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు రిజర్వేషన్లు రాజ్యాంగ ప్రకారం కేటాయించాలని పార్టీలపరంగా అవసరం లేదని బీసీలను పాలకవర్గాలు బిచ్చగాళ్లుగా చూస్తున్నారని గత 77 సంవత్సరాలుగా బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారని బీసీలకు ఎస్సీ ఎస్టీల వలె రక్షణ చట్టాలు కల్పించాలని రాజ్యాంగ సవరణలు చేసి న్యాయస్థానాల సృష్టించిన 50 శాతం సీలింగ్ ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉద్యోగుల ప్రమోషన్లు బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని హైకోర్టు మరియు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకల్లో బీసీ ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ద్వారానే న్యాయం జరుగుతుందని రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూల్ ద్వారానే సాధ్యమవుతుందని తక్షణమే 42 శాతం బి సి రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్ చేర్చి రిజర్వేషన్లకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి







**స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 05, (మనసాక్షి గొంతుక):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న 110గ్రామ పంచాయతీలకు 10గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో ఎన్నికలు జరగనున్న ధర్మసాగర్, వేలేరు మండలాలలో 2 గ్రామ పంచాయితీలు మొత్తం 12గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు. ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయతీలలో అభివ ృద్ధి పనులకు తక్షణమే 25లక్షల ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల అభివ ృద్ధిని ద ృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివ ృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ గ్రామంలో సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి వంటి అభివ ృద్ధి, సంక్షేమ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గ నాయకులు భూర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ వేసిన రాయ్ కంటి విజయ్ కుమార్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:**గ్రామ సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్లు వేయడం శుక్రవారం చివరి రోజు కావడంతో, రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామ బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా రాయకంటి విజయ్ కుమార్ తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు టపాసులు పేలుస్తూ భారీగా ర్యాలీగా, హంగు ఆర్భాటాలతో గ్రామ నడి ఒడ్డున బొడ్రాయి(నాభి శిల) కి, నామినేషన్ పత్రాలతో,బొట్లు పెట్టి పూజలు చేసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా రాయ్ కంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం,చదువుతున్న విద్యార్థుల కోసం, గ్రంథాలయం, యోగ తరగతులు, స్విమ్మింగ్ పూల్, పూర్తిగా గ్రామ అభివృద్ధికై పాటుపడతానని అన్నారు. గ్రామ ప్రజలందరి అండదండలతో, గ్రామదేవతల దీవెనలతో తప్పక విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.



**సత్తుపల్లి డిసెంబర్ 5 మన సాక్షి న్యూస్:**సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.వార్డు మెంబర్లకు నెల వారిగా జీతం కల్పిస్తా, సత్తుపల్లి మండలం. సిద్దారం గ్రామంలో, నామినేషన్ల ప్రక్రియ మూడవ,రోజు జరిగింది.సందర్భంగా, సిద్ధారం సర్పంచ్ గా, తోటకూరి లక్ష్మణరావు, నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు మట్ట చెన్నారావు గుత్తా వసంతరావు మరిడి రామారావు కొండ వినయ్ కుమార్,గొల్లమూడి మధుబాబు,మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి కొరకై, యువకుడిగా మీ ముందుకు వస్తున్న, కాంగ్రెస్ పార్టీకి, సర్పంచిగా అవకాశం కల్పించాలని కోరారు. మాకు,అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి అవసరమైన తాగునీటి, వీధిలైట్లు, సి సి రోడ్ల నిర్మాణం మరియు గ్రామంలో గ్రంథాలయం, క్రీడా ప్రాంగణం, ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుకు పశువులకు గొర్రెలకు సంబంధించిన వెటర్నరీ డాక్టర్ ను అందుబాటులో ఉండేలా గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలియజేశారు. గ్రామస్తులు, లక్ష్మణరావుకు, మద్దతు తెలిపేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ గ్రామ నాయకులు. గద్దల రామకృష్ణ. గోలమూడి కృష్ణయ్య నక్క ఆదినారాయణ. తాళ్ల రాజేంద్ర. నల్లంటి రాంబాబు, కిన్నెర రాంబాబు. సాదు నాగమణి, సాదు వసంతరావు. తోటకూర శివ. కిన్నెర శివ. సాదు వెంకటేశ్వర్లు. సాదు వెంకయ్య. తోటకూరి రాధా, తోటకూరి ప్రసాద్, అవధాల, వెంకటేశ్వరరావు , తోటకూరి హరికృష్ణ, మట్ట సుజాత, సున్నం వెంకటేశ్వరరావు, తోటకూర పుష్ప, వార్డ్ మెంబర్లు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.




### పని స్థలాలను పరిశీలించేందుకు గని లోకి దిగిన

# ఏఐటియుసి నాయకులు.

**మన సాక్షి గొంతుక** సింగరేణి మైన్స్ గోదావరిఖని.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2ఏ ఇంక్లైన్ లో గురువారం జరిగిన ప్రమాదం లో ఇద్దరు జనరల్ అసిస్టెంట్ కార్మికులు సునీంద్ర, మహేందర్ రెడ్డి లు గాయపడగా వారిని గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు మెరుగైన వైద్యం కోసం గోదావరిఖని ఏరియా హాస్పిటల్ డాక్టర్ లతో మాట్లాడి కరీంనగర్ లోని రెనె హాస్పిటల్ కు పంపించగా, ఈ నేపథ్యంలో శుక్రవారం గని లోకి ప్రమాదం జరిగిన పని స్థలాలను పరిశీలించేందుకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఫిట్ సెక్రటరీ కారంపూరి వెంకన్న, వర్క్ ఇన్స్పెక్టర్ పి.రవి లు దిగారు. వారు పని స్థలాలను పరిశీలించిన అనంతరం కార్మికుల తో, అధికారుల తో మాట్లాడిన తర్వాత ఇకముందు గనిలో ప్రమాదాలు జరుగకుండా అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా కార్మికులు పని స్థలాల్లో విధులు నిర్వహించేటప్పుడు రక్షణ సూత్రాలననుసరించి పనులు చేపట్టాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల కు పని స్థలం లో రక్షణ ముఖ్యమని, ఇంకా గని లోకి దిగిన వారిలో సేఫ్టీ అధికారి జాన్సన్ తదితరులు ఉన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే, ప్రభుత్వం యొక్క లక్ష్యం



**సత్తుపల్లి డిసెంబర్ 5 మన సాక్షి న్యూస్ :**సిద్ధారం గ్రామపంచాయతీ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, మండల పరిధిలోని, సిద్ధారం గ్రామపంచాయతీలో, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో, సర్పంచ్ అభ్యర్థిగా తోటకూరి లక్ష్మణరావు నామినేషన్ జరిగింది. గ్రామంలో ఎన్నికల హడావుడి సందడి మొదలైంది. పంచాయతీ ఎన్నికలు జరగను నేపథ్యంలో, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా తోటకూర లక్ష్మణ్ ఎంపిక చేసి నామినేషన్ వేయడం జరిగింది. ఇందులో భాగంగా,మట్ట చెన్నారావు, గుత్తా వసంతరావు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ యొక్క అభివృద్ధి ఫలాలు, ప్రజలకు వివరిస్తూ ప్రచారం మొదలుపెట్టారు.ప్రజల యొక్క అవసరాలు తెలుసుకొని తీర్చడానికి, ఎప్పుడు ముందుంటానని, తెలియజేస్తున్నారు. కాంగ్రెస్ యొక్క అభివృద్ధిని, తెలియజేస్తూ, ప్రజలం ప్రజల యొక్క మద్దతును పొందుతున్నారు. గ్రామ పంచాయతీలు రాజకీయం రసవత్వంగా మారింది. గ్రామస్తులు లక్ష్మణులకు మద్దతు తెలిపేందుకు అవకాశాలమెండుగా ఉన్నాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. రాష్ట ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి.ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు. ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది. ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ గ్రామ నాయకులు. గద్దల రామకృష్ణ. గోలమూడి కృష్ణయ్య నాకు ఆదినారాయణ. తాళ్ల రాజేంద్ర. తడకముల ప్రసాద్.

# విద్యార్థుల అక్రమ నిర్బంధాన్ని ఖండించండి



**పెద్దపల్లి జిల్లా. రామగుండం .మన సాక్షి గొంతుక.**గత నెల 18నఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారేడుమిల్లి వద్ద జరిగిన సిపిఐ (మావోయిస్టు )కేంద్రకమిటి సభ్యుడు కామ్రేడ్ మాడవి హిడ్మా అతని సహచరుల ఎన్కౌంటర్ ఘటనపై అధ్యయనం కోసంవెళ్లిన అఖిలభారత విశ్వ విద్యాలయవిద్యార్థులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దామనకాండ ను అఖిలభారతకార్మిక సంఘాల సమాఖ్య )రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు టి రత్నకుమార్, రైతుకూలీ సంఘం )తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం తీవ్రంగా ఖండించారు.కేంద్రంలో భాగస్వామిగా ఉన్న టిడిపి ,జనసేన పార్టీలు మోడీ అమిత్ షా ల నరమేదానికి వంతపాడుతున్నాయి. దేశంలో రోజురోజుకు రాజ్యాంగ విలువలు, హక్కులు కాలరాస్తున్నారు. ముందుగా విద్యార్థులు తమ కార్యక్రమాన్ని ప్రకటించుకొని సంబంధిత అధికారులకుతెలియజేసిన కూడా దుర్మార్గంగా వ్యవహరించడం సిగ్గుచేటు.మాకొద్దు మాకొద్దు మావోయిస్టు లు మాకొద్దు అంటు కిరాయి మనుషులు నినాదాలు చేయడం, విద్యార్థుల పోలీస్ స్టేషన్ కు తరలించడం అంత గందరగోళం గా ఉన్నది. విద్యార్థులకు ఎలాంటి హాని జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వనీదే బాధ్యత అని ఏ ఐ ఎఫ్ టి యురాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు టి రత్నకుమార్, రైతుకూలీ సంఘం (ఆర్ సి యస్ )రాష్ట్రప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం డిమాండ్ చేశారు

# ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ పోలీసులు గుంతల పూడ్చివేత...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక డిసెంబర్ 5 హైదరాబాద్ బాలానగర్ లోని ఫతేనగర్ ఫ్లైఓవర్ శిధిలావస్థకు చేరుకుంది. గుంతల మయం ఎక్కువై కూలిపోయే ప్రమాదం ఉందని వాహన దారులు హెచ్చరిస్తున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. ఫతేనగర్ ఫ్లైఓవర్ మీదుగా ప్రతిరోజు వేలాదివాహనాలు వెళ్తాయి. గత ప్రభుత్వం ఫ్లైఓవర్ మంజూరు చేసినప్పటికీ పక్కన ఉన్న ప్లాట్ల ఓనర్స్ కోర్టుకు వెళ్లడంతో సమస్య జటిలమైంది అయినా కూడా ప్రభుత్వ పెద్దలు కనీసం రోడ్డు సైతం వేయకుండా నిర్లక్ష్య ధోరణి వహించడంతో రోజు ఆక్సిడెంట్ యాక్సిడెంట్లు జరుగుతూ గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఈ విషయమై అక్కడే డ్యూటీలో నిమగ్నమైన ట్రాఫిక్ కానిస్టేబుల్స్ తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నారు. ఇది చూసిన వాహనదారులు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కనీసం ఫ్లైఓవర్ పై నూతన తారు రోడ్డు వేసి సమస్యకు పరిష్కారం చూపాలని వారు అంటున్నారు



## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (06 నవంబర్ 2025):** సిద్దిపేట జిల్లాలోని పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్ శుక్రవారం రోజు దేవాలయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేసుకొని స్వామివారి దేవాలయ విశిష్టత గురించి తెలుసుకున్నారు. దేవాలయ ఈవో వెంకటేష్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్ కి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు, అదేవిధంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనంతో పాటు స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ టాంకాశాల వెంకటేష్, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు, అర్చకులు తదితరులు ఉన్నారు.



## పర్వేద సర్పంచ్ అభ్యర్థి ఎన్కతల సురేందర్ గౌడ్ ఏకగ్రీవం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)**రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్కతల సురేందర్ గౌడ్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామస్థులంతా ఏకతాటిపైకి వచ్చి ఆయనను ఎన్నుకోవడం నాయకత్వ లక్షణాలకు నిదర్శనమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సురేందర్ గౌడ్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ ఏకగ్రీవ విజయాన్ని గ్రామస్థులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. తాజా మాజీ సర్పంచ్ అనిత.. సురేందర్ గౌడ్ సతీమణి అవ్వడం విశేషం

## బిసి బిడ్డ సాయి ఈశ్వర్ వృత్తిపట్ల తీవ్ర ఆవేదన...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక డిసెంబర్ 5 హైదరాబాద్ స్థానిక సంస్థల్లో చట్టపరంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్ కై జరుగుతున్న పోరాటంలో ఆత్మహత్యకు పాల్పడ్డ యువ కిశోరుడు సాయి ఈశ్వర్ చారి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం తెలంగాణ సమాజాన్ని కుదిపి వేసింది , నీ త్యాగం ప్రభుత్వ కళ్ళు తెరిపించాలి,పోరాటాలతో సాధించాలి, ఉద్యమాలతో సాధించాలి ఆరోజు శ్రీకాంత్ఆచారి ఈరోజు సాయిఈశ్వరాచారి ఉద్యమాలకు ఊపిరి పోసిన వీర యువకిషోర్ లుజోహార్ సాయి ఈశ్వర చారి.బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అమరుడైన సాయి చారి గారి మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని... తెలంగాణ రాష్ట్రంలో దగాపడ్డ బీసీల కోసం మరో ఉద్యమం నిర్మాణం కాబోతుందని, సాయి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాం.




## గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** గ్రామాభివృద్ధి నా ప్రథమ కర్తవ్యం అని జనగామ నియోజకవర్గం మద్దూరు మండలం లద్నూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా రాగుల స్వరూపసారయ్య అన్నారు.శుక్రవారం పెద్ద ఎత్తున గ్రామ ప్రజలతో ఊరేగింపుగా లద్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.కోలాటాలు బాణసంచా కాల్చి పండగ వాతావరణంలో నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లద్నూరు గ్రామ సర్పంచ్ గా అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరని కోరారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, గ్రామాన్ని అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు.వృద్ధుల కోసం,యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.



## కొత్తపల్లి గ్రామంలో ఏకగ్రీవం..

### సర్పంచిగా కాంగ్రెస్ అభ్యర్థి అక్నపురం బల్వంత్ రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల కొత్తపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామ ప్రజల ఏకాభిప్రాయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అక్నపురం బల్వంత్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బల్వంత్ రెడ్డి పదవి లేకుండానే గ్రామ సేవలో ముందుండే నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, దేవాలయాలకు విరాళాలు, పేదలకు అన్నదానాలు, అత్యవసర సమయాల్లో ముందుండి సేవలుఅతని మంచి పనులు గ్రామ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి బల్వంత్ రెడ్డి, బీఆర్ఎస్ నుండి ఒకరు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే విత్ డ్రా సమయంలో, బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుచారి తన నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో బల్వంత్ రెడ్డి ఏకగ్రీవంగా నిలిచారు.



## నామినేషన్ కేంద్ర లను పరిశీలించినా జిల్లా అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐ.పి.యస్



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 05 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం కేంద్రం మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ లు జరుగుతున్న సందర్భంగా శుక్రవారం జగిత్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ గొల్లపెల్లి మండలంలోని గొల్లపెల్లి, శ్రీరాములపల్లి, గుంజపడుగు, చిల్వాకోడూరు నామినేషన్ కేంద్రాలను పోలింగ్ సెంటర్లను సందర్శించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించి, సిబ్బందికి తగు సూచనలను సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినామని తెలిపినారు. అడిషనల్ ఎస్పీ వెంట గొల్లపెల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ,వార్డ్ మెంబర్ గా నామినేషన్ వేసిన,కొండా వినయ్ కుమార్

**సత్తుపల్లి డిసెంబర్ 5, మన సాక్షి న్యూస్:**గుత్తా వసంతరావు. ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ తరఫున రెండో వార్డ్ గా నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలో రెండో వార్డ్ లో ఉన్న సమస్యలను,గుర్తించి,పరిష్కరించేందుకు, అభివృద్ధి పనులను చేస్తా, స్థానిక ప్రజలు కోరినట్టు, పైప్‌లైన్ ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్యను నిర్మూలించేందు కృషి చేస్తా, అవసరమైన,చోట,సీసీ రోడ్ల వోయిస్తా,ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.పారిశుద్ధ్యంపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీటి క్లోరినేషన్, దోమల నియంత్రణ చర్యలు కూడా నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. మరియు విద్యుత్ సమస్యలు పరిష్కారం చేస్తా, అని తెలియజేశారు.

# ఒకరోజు నిర్వహణ దీక్ష

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక విజయవంతం చేయండి సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహణలో కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు టీబీజీకేస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ గారు హాజరవుతున్నారు కావున ఆర్జీ టు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు ఈనెల ఆరో తారీకు ఉదయం 8:30 గంటలకు ఆర్ జి టు ఆఫీసు నుండి గోదావరిఖని కి బయలుదేరడం జరుగుతుంది కావున అందరు సకాలంలో హాజరై విజయవంతం చేయగలరని మనవి మరియు గోదావరిఖనిలో ఉన్న టీబీజీకేస్ అర్జీ టు సోదరులు డైరెక్ట్ గా 9 గంటలకు ఆర్ జీ వన్ జిఎం జి ఏం ఆఫీస్ దీక్షా శిబిరం దగ్గరికి రాగలరు



## గ్రామపంచాయతీ హెూరు..

# అభ్యర్థుల ప్రచారం జోరు

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం .మన సాక్షి గొంతుక
చలికాలంలో వేడి పుట్టిస్తున్న తెలంగాణ స్థానిక ఎన్నికలు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో 15 గ్రామ పంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది. పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థికి ప్రతి ఓటు కీలకం కావడంతో వలస వెళ్లిన వారికి పోటీ చేసే అభ్యర్థులు ఫోన్లు చేస్తూ గ్రామానికి వచ్చి వారికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ, వారు రావడానికి రవాణా ఖర్చులకు డబ్బులు పంపుతూన్నారు. ఉదయం నుంచి మొదలుకొని రాత్రి పడుకునే వరకు కూడా గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని ఓటర్లను ఎప్పుడు లేని విధంగా ఆత్మీయ పలకరింపులతో వారి వైపు ఆకర్షించుకునే విధంగా ప్రచారం కొనసాగించడం జరుగుతుంది.మండలంలోని స్థానిక ఎన్నికల సందడి కొందరు అభ్యర్థులు ప్రేమ ఆప్యాయత కలిగిన మాటలతోనూ, మరికొందరు డబ్బు, మద్యంతోను ఒకరిని మించి ఒకరు మీటింగులు పెడుతూ కుల సంఘాలతో ఒప్పందాలుచేసుకుంటున్నారు.కొన్ని గ్రామాలలో అభ్యర్థికి ప్రఖ్యాతిగా పోటీలో ఉన్నటువంటి అభ్యర్థిని డబ్బులతో కొని పోటీలో నుండి తప్పించుకొని ఆ ఒక్క అభ్యర్థి మాత్రమే పోటీలో ఉండే విధంగా మంతనాలు జరుపుతూ గ్రామ సర్పంచి కూర్చుని కైవసం చేసుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రామాల్లో ప్రధాన పార్టీలు వారి వారి అభ్యర్థులను సర్పంచి అభ్యర్థిగా గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం కొనసాగుతుంది.ఏది ఏమైనా గ్రామాలలో డబ్బు మద్యం గెలుస్తుందా..?, మంచితనం గెలుస్తుందా..?, పాలనధికారి గెలుస్తాడా...?, ప్రజా సేవకుడు గెలుస్తాడా..?, మరికొన్ని చోట్ల సానుభూతి గెలుస్తుందా...? అనే అంశం మండలంలో చర్చనియు అంశంగా మారింది. ఇలాంటి అంశాలకు ఓటర్లు ఎలాంటి మార్పును ఇస్తారో అని అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని కొందరు విద్యావేత్తలు, సామాజికవేత్తలు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# గెలిచి వస్తా శివయ్య

# నామినేషన్ వేసిన తెల్గ మల్ల రవి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా, యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తెలగమల్ల రవి శుక్రవారం తన నామినేషన్



దాఖలు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెలుగమల్ల రవి మాట్లాడుతూ నంది వనపర్తి గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటూ మీలో ఒకరిగా పెద్దలకు తమ్ముడిగా చిన్నలకు అన్నగా మిత్రునిగా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా తాను అందరి సహకారంతో ముందుకు వెళ్లేందుకు తన నామినేషన్ మనసారా అభినందిస్తూ మీలో ఒకడిగా ఓ కుటుంబ సభ్యుడిగా భావిస్తూ మీ ఆశీర్వాదాలు నాకు అందించాలని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి తెలుగమల్ల రవి గ్రామ పెద్దలను చిన్నలను అక్క చెల్లెలను మిత్రులను శ్రేయోభిలాషులను తన గెలుపు సహకరించి నంది వనపర్తి గ్రామానికి సేవ చేసే భాగ్యం కల్పించాలని వేడుకున్నారు. 17న జరిగే ఓటింగ్ ద్వారా తమ అమూల్యమైన ఓటును, నాపై నమ్మకంతో వేసి ఓటు ద్వారా మద్దతు ఇవ్వాలని గ్రామస్తులను తెలగమల్ల రవి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మూడేడ్ల వెంకటరెడ్డి, కంబాలపల్లి మల్లారెడ్డి, కొంగళ్ళ జోగి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నందివనపర్తి గ్రామాన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తాను

## -గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గోరటి వెంకటేశం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: యాచారం మండలం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా నంది వనపర్తి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులునందీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం బారి ఎత్తున్న ర్యాలీగా నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకొని నందివనపర్తి బి అర్



ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గోరటి వెంకటేశం నామినేషన్ వేశారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గోరటి వెంకటేశం. ఈ సందర్భంగా గోరేటి వెంకటేశం మాట్లాడుతూ గత పదేండ్లలో బిఅర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనంలో పెద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలు వివరిస్తూ ప్రచారం చేస్తానని , అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందే బిఅర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే అని ప్రజలకు గొప్పగా చెప్పుకొని ముందుకు సాగుతూ నా గెలుపే లక్ష్యంగా గడప గడపకు వెళ్ళి ప్రచారం చేస్తూ ప్రజలను కలుస్తానని అన్నారు. నంది వనపర్తి గ్రామ ప్రజలు నన్ను ఆదరించి, ఆశీర్వదించి సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాను.ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నందివనపర్తి బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఐలాపురం నర్సిరెడ్డి, కంబాలపల్లి లక్ష్మికాంత్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఒంగురి రాజు, ప్రధాన కార్యదర్శి యంజాల చందు, పంది జయరాజ్, నాయకులు కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తునపాల్గొ న్నారు.